# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం 26.05.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో వెలువడుతున్న అశేష పాఠకాదరణ ఉన్న

వాస్తవం జనోదయ

తెలుగు దినపత్రికలకు విలేకర్లు కావలెను.



సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో

9618616110, 8074124190


# గింజ కూడా కొనట్లే



- పంట ఉత్పత్తుల కొనుగోళ్లపై కేంద్రాన్ని ప్రశ్నించాలి
- బెంగాల్ ఎన్నికల వల్లే హమాలీల కొరత ఏర్పడింది
- రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొంటాం
- వామపక్ష నేతలతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- 40 లక్షల టన్నులపైగా ధాన్యం రోడ్లపైనే ఉంది
- వర్షాలు పడితే పంట దెబ్బతినే ప్రమాదం: సీపీఎం

## సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రేవంత్

వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించిన కేంద్రం.. ఒక్క గింజనూ కొనడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. పండిన పంటలో 30శాతమైనా సేకరించడం లేదని, పంట ఉత్పత్తుల కొనుగో లుపై కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సచివాలయంలో సోమవారం పలువురు వామపక్ష నేతలు సీఎంతో సమావేశమై ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. బెంగాల్ ఎన్నికల వల్ల హ మాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. ఎండల వల్ల మధ్యాహ్న సమయంలో పనులు జరగడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్ష చేస్తున్నామని చెప్పారు.

**హైదరాబాద్, మే 25 :** వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించిన కేంద్రం.. ఒక్క గింజనూ కొనడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. పండిన పంటలో 30శాతమైనా సేకరించడం లేదని, పంట ఉత్పత్తుల కొనుగో లుపై కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సచివాలయంలో సోమవారం పలువురు వామపక్ష నేతలు సీఎంతో సమావేశమై ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. బెంగాల్ ఎన్నికల వల్ల హ మాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. ఎండల వల్ల మధ్యాహ్న సమయంలో పనులు జరగడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్ష చేస్తున్నామని చెప్పారు. రూ.500బోనస్ ఇచ్చి సన్న వడ్లు కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. కేంద్రం మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని, నష్టం వస్తుందని తెలిసినా తాము మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. కేంద్రం సహకరించకపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని స్పష్టంచేశారు. కాగా, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును బీఆర్ఎస్, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని, మూసీ నిర్వాసితులకు స్థానికంగానే ఇళ్లు మంజూరు చేస్తామని సీఎం తెలిపారు. మూసీ ప్రాజెక్టు వల్ల యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. హైదరాబాద్ ప్రజలకు నాణ్యమైన జీవన సదుపాయాలు కల్పించడమే తమ ఉద్దేశమన్నారు. కాగా, ప్రభుత్వవిద్యను ప్రక్షాళన చేస్తామని సీఎం స్పష్టంచేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఆరుట్ల స్కూల్‌ను ఒక సారి సందర్శించాలని సీపీఎం నాయకులకు సూచించారు. అంతకుముందు పలు అంశాలపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలో ప్రతినిధుల బృందం సీఎంకు వినతి పత్రం అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం బృందం సీఎం దృష్టికి తీసుకెళ్లింది. ప్రస్తుతం 40 లక్షల టన్నుల ధాన్యం రోడ్లపై ఉందని, వర్షాలు పడితే పంట దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ మేరకు సీఎం స్పందిస్తూ.. ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది.

# అంత సెంటిమెంట్‌గా తీసుకోవద్దు..

## కాక్రోచ్ జనతా పార్టీ కేసు విచారణపై సీజేఐ

**న్యూఢిల్లీ:** వివాదాస్పద కాక్రోచ్ జనతా పార్టీ ఆన్‌లైన్ ఉద్యమానికి సంబంధించిన పిటిషన్ల విచారణకు తక్షణ ఆవశ్యకత లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. వాటిని అత్యవసరంగా విచారణకు స్వీకరించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) సూర్యకాంత్ నేతృత్వంలో జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీఎం పంచోలీతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను తగిన సమయంలో విచారిస్తామని పేర్కొంది. ఈ కేసును అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని న్యాయవాదులు కోరగా ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించాల్సిన అవసరం లేదని బదులిచ్చారు. ఈ విషయంలో అంత భావోద్వేగానికి గురికావద్దు అని న్యా ఓయవాదులతో సీజేఐ వ్యాఖ్యానించారు. తన పార్టీకి చెందిన ఎక్స్ ఖాతాను జాతీయ భద్రతా కారణాలపై సస్పెండ్ చేయడాన్ని సవాలు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవల ఆన్‌లైన్‌లో వైరల్ అయిన వ్యంగ్య రాజకీయ పార్టీకి చెందిన దీప్కే తన




పార్టీ ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఖాతాలు హ్యాక్ అయి ఆ తర్వాత సస్పెండ్ అయ్యాయని కూడా పేర్కొన్నారు.

# కర్ణాటక సీఎం మార్పు..?

## 2,3 రోజుల్లో నాయకత్వ మార్పుపై ప్రకటనకు అవకాశం

## సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో నేడు కాంగ్రెస్ అధిష్ఠానం భేటీ

## సీఎంగా మల్లికార్జున ఖర్గే సహా పలు ప్రత్యామ్నాయాల పరిశీలన?

**న్యూఢిల్లీ, మే 25:** కర్ణాటక కాంగ్రెస్ నాయకత్వ మార్పుపై రెండు, మూడు రోజుల్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు సోమవారం వెల్లడించాయి. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో మంగళవారం జరిగే సమావేశం తర్వాత దీనిపై నిర్ణయం వెలువడవచ్చని వారు చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో పెరుగుతున్న గ్రూపు రాజకీయాల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకత్వం పలు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తు న్నది. పోటీ వర్గాలకు చోటు కల్పించేందుకు సిద్ధరామయ్య మంత్రివర్గాన్ని విస్తరించడం, ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగడానికి బదులుగా ఆయనకు జాతీయ సంస్థాగత పాత్రను ఆఫర్ చేయడం, లేదా డీకే శివకు మార్‌కు అనుకూలంగా నాయకత్వ మార్పును ప్రారంభించడం వంటి పలు ప్రత్యామ్నా యాలను అధిష్టానం పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అంతేగాక ఏకాభిప్రాయ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కర్ణాటక రాజకీయాల్లోకి తీసుకురావాలనేది చర్చలో ఉన్న మరో ప్రతిపాదన అని తెలిపాయి. సిద్ధరామయ్య, డీకే మధ్య రొటేషన్ పద్ధతిలో ముఖ్యమంత్రి ఒప్పందం ఉందన్న వదంతులు కొనసాగుతున్న నేపథ్యంలో ఢిల్లీలో అత్యంత కీలకమైన ఈ సమావేశం జరగనున్నది. సమావేశానికి ముందు విలేకరులతో సిద్ధరామయ్య మాట్లాడుతూ ఢిల్లీ నుంచి తనకు



పిలుపు వచ్చిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అయితే సమావేశం అజెండా గురించి తనకు తెలియదని ఆయన అన్నారు.




# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న శ్రీ అద్వైతానంద భారతి స్వామిజీ



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని శ్రీ శ్రీ అద్వైతా నంద భారతి స్వామిజీ, అవని శృంగేరి జగద్గురువులు, శంక రాచార్య మహాసంస్థానం వారు సోమవారం దర్శించుకుని ప్ర త్యేక పూజలు నిర్వహించారు.పవిత్ర సరస్వతి అంత్య పుష్కరా లు, కాళేశ్వరం దర్శనం అనంతరం వారు వేములవాడకు వి చ్చేశారు.ఆలయానికి చేరుకున్న స్వామిజీకి ఆలయ అర్చకులు , వేద పండితులు స్వస్తివాచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించగా, ఆలయ అర్చకులు ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా భిక్షావందనం సమర్పించారు.అనంతరం ఆ లయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి స్వామిజీ కి స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అడ్వైజర్ గోవిం ద హరి, ఆలయ డీఈవో భాస్కర శర్మ, ఏఈఓ లు జి శ్రావ ణ్ కుమార్, జి అశోక్ కుమార్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

# కోటపల్లి మండల్ రాజారం ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచి చెన్నెల్లి వెంకట్



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

గ్రామ ప్రజలు ఉపాధి హామీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చెన్నెల్లి వేంకట్ గ్రామ ప్రజలను కోరారు సోమవా రం గ్రామంలోని ఉపాధి హామీ పనులను పని ప్రదేశంలో పనులను పరిశీలించారు అనంతరం కూలీలతో ముచ్చటిస్తూ ఎండ తీవ్రత ఉన్నందున ఉదయం 5 గంటలకు వచ్చి 9 గంటల లోపు ఉపాధి హామీ పనులను ముగించుకొని ఇంటికి వెళ్లాలని ఉపాధి కూలీలకు తెలియజేశారు అదేవిధంగా ఉపా ధి హామీ పనికి వచ్చే కూలీలు ఉపాధి పనికి రాకుండా గ్రా మంలో ఉండే వారికి ఉపాధి హామీ పనులకు వచ్చే విధంగా అవగాహన కల్పిస్తూ తెలియజేయాలని తెలిపారు ఈ కార్యక్ర మంలో తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు




వాస్తవం : కాటారం

కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియ ట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ సోమోజి ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పూ ర్తి చేసిన గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ములుగు, జయశంకర్ భూపాల పల్లి జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారి టి. హరిసింగ్ ఆదేశాల మేరకు ప్రవేశ ప్రక్రియ కొనసాగుతున్నట్లు వెల్లడిం చారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఆసక్తి కలిగిన అర్హులైన అ భ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గురుకుల విద్య ద్వారా నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, వి ద్యా సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# పోషకాహారంతోనే ఆరోగ్య రక్షణ

## సీడీపీఓ రాధిక



వాస్తవం : కాటారం

కాటారం మండలం ఎర్రగుంటపల్లి అంగన్వాడీ కేంద్రంలో 9 9 డేస్ ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ రాధిక మాట్లా డుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం కీల కమని పేర్కొన్నారు. స్థానికంగా లభించే పోషకాహార పదార్థా లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించా రు. ముఖ్యంగా రక్తహీనత నివారణకు ఆకుకూరలు, పప్పుధా న్యాలు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళలకు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, గర్భిణీలు మరియు బాలింతలు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహిళలు ఆరో గ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కుటుంబ ఆరోగ్యానికి మహి ళల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని వివరించారు. కార్యక్రమం లో భాగంగా మహిళలతో పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శివరాణి, వార్డ్ మెంబర్ రాజ బాబు, అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, అనసూయ, హెల్పర్లు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం



వాస్తవం : చెన్నూర్ ఆర్ సి


తెలుగు పంచాంగం ప్రకారం మే 25 నుంచి జూన్ 7 వర కు కొనసాగే ఈ కార్తెలో ఎండల తీవ్రత గరిష్ట స్థాయికి చే రుకుంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ని పుణులు హెచ్చరిస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయం త్రం 4 గంటల వరకు బయటకు వెళ్లడం తగ్గించాలని, నీ రు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నీటి శాతం అధికంగా ఉండే ప ండ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. పూర్వీకుల అనుభవం తో కార్తెల ఆధారంగా వాతావరణ మార్పులను అంచనా వే సేవారు, నేటికీ కార్తెల ప్రభావం కనిపిస్తోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండ డాని గమనించి పెద్దలు చెప్పిన మాట వినాలని కోరుకుం టున్నాం వాస్తవం ఎప్పుడు వాస్తవమే.

# ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై ధర్నా




వాస్తవం : చెన్నూర్ ఆర్సి

రైతులు జాతీయ రహదారి 63 పై వరి ధాన్యం కొనుగోలు లో జరుగుతున్న జాప్యంపై ధర్నా నిర్వహించారు, రైతులకు మద్దతుగా భారత రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు.రై తులు మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో వర్షాలు ప్రారంభమ య్యే అవకాశం ఉందని, కాంటావేసి రోజుల తరబడి దా న్యం కొనుగోలు కేంద్రాల్లోనే ఉంటుందని, సాధారణ రైతుల విషయంలో ఒక తీరు, మరికొందరి విషయంలో ఒక తీరి గా చూస్తున్నారని కాబట్టి వెంటనే ధాన్యాన్ని తరలించాలని రైతులు డిమాండ్ చేశారు, సంఘటన స్థలానికి చేరుకొని భీ మారం ఎస్ఐ. రాజేందర్ రైతులతో మాట్లాడి ధర్నాను విర మింపజేశారు.



# రెండు వేల రూపాయలకు సవాలక్ష కొర్రీలు

## సచ్చినోళ్ళ బాధను మైమరిపింప చేసే రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ జిరాక్స్ సెంటర్లతో అనుబంధాన్ని పెంచుకుంటున్న వృద్ధులు




వాస్తవం : రాజేంద్రనగర్

రెండువేల రూపాయల వృద్ధాప్య పింఛన్కు సవాలక్ష కొర్రీలు. దీని కొరకు పింఛన్ దారుని 1). డెత్ సర్టిఫికెట్. 2). ఖాతా దారుడు చనిపోయాడని పింఛన్ రద్దును కోరుతూ ఎమ్మార్వో ఆఫీసు నుండి క్లియరెన్స్ సర్టిఫికెట్. 3). 200 రూపాయల మూడు ఫ్రాంక్లిన్ లు, ఒక నోటరీ బాండ్, 4). కుటుంబ సభ్యుల ప్రతి ఒక్కరి ఆధార్ కార్డుల వివరాలు వారి సంతకాలు . కొంపతీసి కుటుంబ సభ్యులు చనిపోతే వారి డెత్ సర్టిఫికెట్. 5). స్థానికంగా బస్తీలో ఉండే ఇద్దరి సాక్షి సంతకాలు, వారి ఆధార్ కార్డు వివరాలతో సమర్పించాలి. ఈ డాక్యుమెంట్ల సమర్పణలు పింఛన్ పొందడానికి దరఖాస్తు కొరకు అనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఎందుకంటే పింఛన్దారుడు చచ్చిపోతే పింఛన్ రద్దు చేయడానికి సమర్పించుకున్న ఆధారాలు, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్. పింఛన్ దారుని ఖాతాలో నామినీ పేరు లేనందుకు కుటుంబ సభ్యులు నామినీ గా నిర్ధారించుకోవడానికి తల ప్రాణం తోకకు వచ్చింది.ఎందుకంటే ప్రతి కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులో, ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలలో ఉన్నా బ్యాంకు వారు నమ్మరు కాబట్టి. అయినా అన్ని సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకోవాలంటే తిప్పలు తప్పవని సామాన్య ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సచ్చినోళ్ల బాధను మరచిపోయే విధంగా బ్యాంకులో రూల్స్ అండ్ కండిషన్స్ ఉన్నాయని ఖాతాదారులు మండి పడుతున్నారు. ఎందుకంటే బ్యాంక్ అధికారులు ఎప్పుడు ఏ డాక్యుమెంట్ అడుగుతారో తెలియని పరిస్థితి. మన బ్యాంకు వ్యవస్థలో సామాన్యుని కొరకే ఇంత ఖచ్చితమైన రూల్స్ ని బ్యాంకు యాజమాన్యాలు పాటిస్తాయా అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొత్త పింఛన్ దరఖాస్తు కైనా, రద్దుకైనా, ఎలాంటి బ్యాంకు లావాదేవీల విచారణకైనా లబ్ధిదారులు పడుతున్న ఈతి బాధలు వర్ణనాతీతం. మనుమళ్ళు, మనవరాళ్లతో ఆడుకోవాల్సిన వృద్ధులు జిరాక్స్ పేపర్లతో కుస్తీ పడుతూ జిరాక్స్ సెంటర్లతో అనుబంధాన్ని పెంచుకుంటూ ఉసూరుమంటున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడ్డ తర్వాత ఫలానా డాక్యుమెంటు లేదంటే మళ్ళీ దానికోసం రెండు మూడు రోజులు సమయం పట్టడం బ్యాంకుల్లో సర్వసాధారణం. పైన ప్రస్తావించిన అంశం ఒక ప్రభుత్వ బ్యాంకు ఖాతాదారుడికి సంబంధించింది. డిసెంబర్ 13 2025లో చనిపోయిన ఆ వ్యక్తి కి బ్యాంకులో వచ్చిన రెండు నెలల పింఛన్ డబ్బులు తిరిగి ప్రభుత్వానికి వెళ్లాయి. ఉన్న 5084 రూపాయల బ్యాలెన్స్ కు సంబంధించిన డిడి 21 మే 2026 లో ఆమోదించబడింది. 25వ తేదీన ఆ చెక్కు ఖాతాదారుని కుటుంబ సభ్యులకు అందింది. కేవలం 5084 రూపాయలను పొందడానికి, అకౌంట్ రద్దును కోరుతూ కుటుంబ సభ్యులు చేసిన ప్రయాణం ఖాతాదారుడి డెత్ సర్టిఫికెట్ వచ్చిన జనవరి 22 2026 నుండి మే 21 2026 వరకు కొనసాగింది. వ్యక్తి చనిపోయినప్పటి నుండి డెత్ సర్టిఫికెట్, ఎమ్మార్వో ఆఫీస్, బ్యాంకులో అప్లికేషన్, ఫ్రాంక్లిన్లు, నోటరీ బాండ్, సాక్షాలు, సాక్షులు అన్ని సమర్పించే వరకు ఈ తతంగం నడిచింది. ఇది మచ్చుకు ఒక ఖాతాదారుని అంశం. ఇలా రోజు ఎన్నో వేల మంది వృద్ధులు ఇలాంటి నరకయాతనను అనుభవిస్తూ కాలం వెల్లదీస్తున్నారు. ప్రజల సొమ్మును దోచుకొని విదేశాలకు పారిపోయే దొంగల సేవలో తరించే బ్యాంక్ అధికారులకు సామాన్యుల ఇక్కట్లు పట్టవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వృద్ధాప్యం లో పింఛన్ కొరకు వృద్ధులు పడే బాధలను తగ్గించాలని బ్యాంకు అధికారులను, ప్రభుత్వాన్ని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్మీ సైనికుడు డాక్టర్ పెరుక రాజుకు విశ్వ విఖ్యాత సాహిత్య శిరోమణి పురస్కారం

వాస్తవం : చందుర్తి

ఆర్మీ సైనికుడు, ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త భారత మాత గర్వించే తెలంగాణ ముద్దు బిడ్డ చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ పెరుక రాజు కు అసాధారణ సాహిత్య ప్రతిభకు గుర్తింపుగా, విశ్వ విఖ్యాత శిరోమణి పురస్కారం 2026 తనను వరించింది.సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన రచనల ద్వారా పెరుక రాజు చూపుతున్న విశిష్ట ప్రతిభకు ఈ గౌరవం లభించింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి ఆర్ జన్మదిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ పెరుక రాజుకు ఈ పురస్కారం హైదరాబాద్ లో ప్రధానం చేయనున్నారు.కూలి రైతు కుటుంబానికి చెందిన పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో సేవలందిస్తున్నారు. జాతీయ కవిగా, గేయకవిగా, రచయితగా, అనువాదకుడిగా ఆయన అనేక భారతీయ భాషల మధ్య భావాలు, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందారు.సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ డాక్టర్ రాజు ముందంజలో ఉన్నారు.పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో "మై గిఫ్ట్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు. "ప్రోత్సహించడమే మైగిఫ్ట్ అన్నది ఆయన జీవన సిద్ధాంతం.ఈ ఏడాది లోనే డాక్టర్ పెరుక రాజు ప్రతిష్ఠాత్మక మైన తొమ్మిది పురస్కా రాలు అందుకున్నారు.



గౌరవాలతో పాటు అనేక గుర్తింపులు పొందుతూ జాతీయ స్థాయిలో ప్రముఖ సాహిత్య స్వరంగా ఎదిగారు. ఆంగ్ల పత్రికల్లో ఆయన రోజువారీ కాలమ్స్ రాస్తూ సాహిత్య చింతనను విస్తరిస్తున్నారు.డాక్టర్ రాజు కి లభించిన ఈ గౌరవం ఆయన సాహిత్య ప్రతిభకే కాకుండా, జాతీయ విలువలు, సామాజిక బాధ్యత, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. విశ్వ విఖ్యాత శిరోమణి సాహితీ పురస్కారం కు ఎంపికైన సందర్భంలో సాహితీ మిత్రులు అభిమానులు, మైగిఫ్ట్, పుట్టి నూరు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతుల ఆందోళన



వాస్తవం : కాటారం

కాటారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు వద్ద రైతులు ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉంచినా కొనుగోలు ప్రక్రియ పూర్తికాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు. వర్షాలు పడే అవకాశం ఉండటంతో ధాన్యం తడిసి నష్టపోతుందనే ఆందోళన వ్యక్తం చేశారు.కాటారం--మంథని రహదారిపై నిరసన చేపట్టిన కొందరు రైతులు వరి బస్తాలను తగులబెట్టి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు రైతు సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# డాక్టరేట్ గ్రహీతకు ఘన సన్మానం



వాస్తవం : మాడుగుల

ఇర్విన్ గ్రామానికి చెందిన బొడ్డు శంకర్ కు యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్ లో గౌరవ డాక్టరేట్ పురస్కారం పొందడంతో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి,ఇర్విన్ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య.ఉపసర్పంచ్ గాదెమోని దళపతి గౌడ్,మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు యాదయ్య,పందుల వెంకటయ్య గౌడ్, గంగపురం బక్కన్న,ఆర్కంటి యాదయ్య,పల్లెటి రాములు,పగడాల ఎల్లన్న,పగడాల ధర్మ,గాదెమోని చంద్రశేఖర్ గౌడ్,సయ్యద్ సలీం,బొలెమోని శ్రీకాంత్, బావండ్లపల్లి మధు,బొజ్జ వెంకటయ్య,మామిడి గణేష్,బద్ది రమేష్ పాల్గొన్నారు

# బావుసాయిపేటలో వివాహిత అదృశ్యం

## ఆందోళనలో కుటుంబ సభ్యులు



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమైన ఘటనపై కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.పోలీసుల కథనం ప్రకారం బావుసాయిపేట గ్రామానికి చెందిన భవాని (25) భర్త బొజ్జ అనిల్ ముదిరాజ్ కులానికి చెందిన మహిళా ఈనెల 23 న ఉదయం ఆరు గంటల నుండి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఆమె తండ్రి లాలా హనుమంతు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి అదృశ్యమైన మహిళ కోసం గాలింపు చర్యలు చేపట్టామని దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. భవాని ఆచూకీ తెలిసిన వారు వెంటనే కోనరావుపేట పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థి ప్రతిభ

### పాలిసెట్‌లో నిశాంత్ రెడ్డి సత్తా

### చర్ల మండలానికే గర్వకారణం

### అభినందనలు తెలియజేసిన డాక్టర్ డి ఎన్ కుమార్

### ప్రతిభ. ఎడ్యుకేషనల్ డైరెక్టర్ టీవీపీసీ శాస్త్రి



వాస్తవం : చర్ల

తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యామండలి ఇటీవల విడుదల చేసిన 'టీజీ పాలీసెట్ పాలిసెట్ -2026' ఫలితాల్లో , చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం పదో తరగతి విద్యార్థి పి. నిశాంత్ రెడ్డి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించి పాఠశాలకు, చర్ల మండలానికి ఘనమైన కీర్తిని చేకూర్చారు.ఇటీవల విడుదలైన ఫలితాల్లో నిశాంత్ రెడ్డి అసాధారణ ప్రతిభ కనబరిచి, ఎం బైపీసీ (అగ్రికల్చర్) విభాగంలో రాష్ట్రస్థాయిలో 687వ ర్యాంక్ కైవసం చేసుకుని సత్తా చాటాడు..రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన నిశాంత్ రెడ్డిని సోమవారం రాహూల్ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ డి.యన్. కుమార్ మరియు డాక్టర్ ప్రతిభ పాఠశాల ఎడ్యుకేషనల్ డైరెక్టర్ టి.వి.పి.సి. శాస్త్రి నిశాంత్ రెడ్డికి తమ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాహుల్ విజ్ఞాన్ ప్రిన్సిపల్ రాజు వర్మ, మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థి నిశాంత్ రెడ్డి మొదటి నుండి చదువులో ఎంతో క్రమశిక్షణ, పట్టుదల గలవాడని. ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ చదివి పదవ తరగతి లో 573 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానం పొందటమే కాక ఇప్పుడు పాలిటెక్నిక్ లో రాష్ట్ర స్థాయి లో 687వ ర్యాంక్ సాధించడం మన రాహుల్ విజ్ఞాన్ విద్యాలయానికే కాకుండా చర్ల మండల ప్రజలందరికీ ఎంతో గర్వకారణమని తెలిపారు.భవిష్యత్తులో నిశాంత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వర్మ రాజు కొసరాజు హరిచరణ్ , వైస్ ప్రిన్సిపాల్ యం.వి.యల్. నరసింహారావు , ఉపాధ్యాయులు బిట్రగుంట క్రాంతికుమార్ , అద్దంకి బోసు బాబు, మరియు ఉపాధ్యాయ బృందం అంతా కలిసి రాష్ట్రస్థాయి ర్యాంకర్ పి. నిశాంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థి తల్లిదండ్రులు, తోటి విద్యార్థినీ విద్యార్థులు నిశాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియ జేశారరు.

# శ్రీ భీమేశ్వరస్వామికి కోడె మొక్కు చెల్లించిన కేటీఆర్ తనయుడు




వాస్తవం : వేములవాడ

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వరాలయంలో సోమవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు, కేటీఆర్ తనయుడు హిమాన్షు సోమవారం తన స్నేహితులతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా సంప్రదాయ ప్రకారం హిమాన్షు కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం గర్భాలయంలో స్వామివారికి అభిషేకం, విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం అందించగా, దేవస్థాన ఈఓ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. హిమాన్షు రాకతో ఆలయ ప్రాంగణం ఒక్కసారిగా సందడిగా మారింది. ఆయనను చూసేందుకు సెల్ఫీలు తీసుకునేందుకు యువత, అభిమానులు పోటీపడ్డారు.

# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



### వడదెబ్బ కారణం

వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్ స్టాండ్ సమీపంలో సోమవారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మృతురాలి వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని అంచనా. ప్రాథమిక విచారణలో ఎండ తీవ్రతతో వడదెబ్బ కారణంగా మృతి చెందిన అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.మృతురాలు గూర్చి ఎవరైనా సమాచారం తెలిసిన వారు వెంటనే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని వేములవాడ టౌన్ పోలీసులు కోరారు.వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712 656413 కి సంప్రదించాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార అవగాహన కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ చైతన్య



వాస్తవం : చర్ల

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ చైతన్య పాల్గొన్నారు.స్థానికంగా లభించే వివిధ ఆహార పదార్థాలు, వాటి పోషక విలువలు చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులతో తయారుచేసిన పలు రకాల వంటకాలను గ్రామస్తులకు అంగన్వాడి టీచర్లు ప్రదర్శించారు.పలు అంగన్వాడీ కేంద్రాల్లో మహిళలకు పోషకాహార వంటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాలు స్థానికంగా లభించే పదార్థాలతోనే ఎలా అందించవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, భానుమతి, పద్మ, అనసూయ, ఝాన్సీ, రాణి, సరిత, సుభద్ర, ఆశా వర్కర్లు, రాహేలు,ఐసిడిఎస్ సిబ్బంది నాగరాజు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలి

### అన్ లోడింగ్‌లో జాప్యం

### కాకుండా పర్యవేక్షణ చేయాలి

### టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ శరవేగంగా పూర్తి చేయాలని, అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ వేగవంతం చేయడం, గోదాంలలో నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పరిస్థితులు, ధాన్యం నిల్వ సామర్థ్యం వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ చేయాలని, నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లులకు టార్గెట్ ఇవ్వాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని సూచించారు.రైస్ మిల్లులు, గోదాంలు, అపెరల్ పార్క్ లో హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న కేంద్రాల్లో కొనుగోళ్లు మరింత వేగవంతం చేసి.. పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, కేంద్రాల వారీగా ఎన్ని గన్నీ బ్యాగులు అవసరం ఉన్నాయో ముందే తెలుసుకుని, సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలు తరలించేందుకు సరిపడా వాహనాలను సమకూర్చాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ఈ దిశగా వాహనాలు సమకూర్చేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# అనారోగ్యం బాధతో వృద్ధురాలు ఆత్మహత్య



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతు కట్కూరి లచ్చవ్వ అనే వృద్ధురాలు సోమవారం వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు కుటుంబీకులకు తెలపగా పోలీసులకు సమాచారం అందించారు. అందిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతురాలికి కుమారుడు నర్సయ్య, కుమార్తెలు చిలుక విమల యేస,నిర్మల ఉన్నారు.

# ప్రజావాణి అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి



ప్రజావాణి అర్జీలను సకాలంలో పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 300 దరఖాస్తుల స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ లకార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. సిరిసిల్ల ఆర్ డిఓ కార్యాలయంలో ఆర్ డిఓ రాజేందర్ రెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 9 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్ డి ఓ కార్యాలయంలో ఆర్ డిఓ కెవిఎన్ బి కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 12 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీ డీ వెంకట మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

# హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో సీఎంసీ వివిధ శాఖల అభివృద్ధి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి



కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్

వాస్తవం : శేర్లింగంపల్లి

హఫీజ్ పేట్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో సీఎంసీ – మియాపూర్ సర్కిల్ డీసీ శ్రీమతి శశిరేఖకి ప్రజావాణిలో భాగంగా వివిధ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. హుడా కాలనీ లోని మల్లయ్య కుంటను అభివృద్ధి చేయాలి అని విద్యా వాణి హై స్కూల్ ప్రక్కన ఉన్న స్థలం పార్క్ గా అభివృద్ధి చేయాలి అని హుడా కాలనీ వాటర్ సంప్ ప్రాంతంలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని,సంబంధిత అధికారులు వెంటనే పర్యవేక్షించి, సమస్యలను పరిష్కరించాలి అని డీసీ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమణయ్య , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నరసింహ యాదవ్, డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా కోశాధికారి పవన్ కుమార్, బీజేపీ నాయకులు విజయ్ , హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను కఠినతరం చేయాలి

## న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ మరణం బాధాకరం హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిని మల్లేశం

వాస్తవం : హుస్నాబాద్



సీనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ మరణం చాలా బాధాకరమని హుస్నాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బాధను వ్యక్తం చేశారు. హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 23 న హైదరాబాద్ నగరంలో సీనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ దుండగుల చేతిలో హత్యకు గురి కావడం బాధాకరం అని సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నిందితులను వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం అసెంబ్లీలో తీర్మానం పొందిన చట్టంగా కార్యరూపం దాల్చకపోవడం దారుణమని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు గెజిట్ విడుదల చేయాలని ఈ సందర్భంగా హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిని మల్లేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యాల్ల శ్రీనివాస్ రెడ్డి, మురళి మోహన్, ఒగ్గోజు సదానందం, కన్నోజు రామకృష్ణ, జుమ్లాల్ నాయక్, బోయిని సురేష్, జే.కిరణ్ కుమార్, కొంకట శ్రీనివాస్, రవీందర్,బానోత్ శ్రీనివాస్, ఉప్పరపల్లి సంపత్, సుంకే రాజశేఖర్, అజయ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



## ప్రధానోపాధ్యాయులు బన్నాజీ

వాస్తవం : వేములవాడ

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుందని వేములవాడ పట్టణంలోని బాలికల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బన్నాజీ పేర్కొన్నారు. వేములవాడ పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బన్నాజీ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని, అందుకోసం చదువుతో పాటు ఆటలు, యోగా, వ్యాయామం, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని సూచించారు. వేసవి కాలంలో విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కర్రసాము, నాంచాక్, యోగా మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్పర్సన్ అఖిల, ఉపాధ్యాయులు బొజ్జ కృష్ణ, మ్యాదారం హరికృష్ణ, బాలరాజు, యాదగిరి, సరిత, ఇన్స్పెక్టర్ లు సుధా రాణి, దివ్య, సాయి సుమ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథాన్ని పట్టించుకోని మల్యాల గ్రామపంచాయతీ

వాస్తవం : చందుర్తి



చందుర్తి మండలం మల్యాల గ్రామ అభివృద్ధి కమిటీ, దుబాయ్ గ్రూపు వారు మల్యాల గ్రామపంచాయతీ కి ఇటీవల వైకుంఠ రథాన్ని అందజేశారు. వైకుంఠ రథం ఎండకెండుతుందని, వానకు తడుస్తుందని,పట్టించుకునే నాథులే లేరని దుబాయ్ గ్రూపు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దీనిపై చర్య తీసుకొని గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు దీన్ని మెయింటెనెన్స్ చేయాలని దుబాయ్ గ్రూప్ సభ్యులు కోరుతున్నారు.

# జాలపల్లి డబుల్ బెడ్ రూంలు అర్హులైనవారికే కేటాయించాలని బిఆర్ఎస్ డిమాండ్

## సర్పంచ్ సెక్రెటరీ కలిసి అనర్హులైన వారికి కేటాయించడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

వాస్తవం : మద్దూరు



మద్దూరు(దూల్మిట్ట) జాలపల్లి గ్రామానికి చెందిన అసంపూర్తిగా ఉన్న 14 డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ మండల నాయకులు చొప్పరి సాగర్ ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందించడం జరిగిందనారు. గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రెటరీ కలిసి అనర్హులైన వారికి కేటాయించారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్ తక్షణమే 14 ఇళ్లను అర్హులైన అసలైన లబ్ధిదారులకు చెందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్హులైన గ్రామ ప్రజలు గంగుల సత్తయ్య, గొడుగు జంపన్న, తుపాకుల పెద్దిరాజు, పోతిరెడ్డి శ్రీను, చొప్పరి మైసయ్య, నాగులపల్లి సాయిలు, గండిపల్లి స్వామి,నాగులపల్లి వాసు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే కాలం గడపాల?

## ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైతులకు ఇబ్బందులు

## పొట్లపల్లి గ్రామంలో రైతుల నిరసన



వాస్తవం : హుస్నాబాద్

మొక్కజొన్నలు అమ్ముకునే రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే గడపాల? రోహిణి కార్తె ప్రారంభమైంది కాబట్టి పొలం పనులు చేసుకోవద్దా? అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో మొక్కజొన్నల కొనుగోల్లు వేగవంతం లేక నలబై అయిదు రోజుల నుండి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎప్పుడు వర్షం వస్తుందో అని రైతులు ఆందోళన చెందుతూ కాలం వెలదీస్తున్నారని చెప్పారు. అకాల వర్షాలు మరొక్కమారు పడితే రైతుల నష్టపోయే పరిస్థితి వస్తుంది కాబట్టి వెంటనే కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నియోజకవర్గం అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి, పొట్లపల్లి గ్రామ సర్పంచ్ రాచపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్, కొమ్మెర నరసింహారెడ్డి, దేవసాని శ్రీనివాస్ రెడ్డి, రైతులు లింగవ్వ, కనకయ్య, సుంకరి శ్రీనివాస్, శంకర్ బాబు, తిరుపతి, కిషన్ తదితర రైతులు పాల్గొన్నారు.

# సేవా తత్పరులంతా రెడ్ క్రాస్‌లో చేరాలి



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి

వాస్తవం : మోత్కూర్

సేవా తత్పరుడంత అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. జూన్ నెల 15 వరకు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూరు సిఐ వెంకటేశ్వర్లకు శాశ్వత సభ్యత్వ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భువనగిరిలోని తమ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా డాటా సెంటర్ ను ఏర్పాటు చేసి సభ్యత్వాలను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. సమాజ సేవ చేయాలనుకుంటున్న వారంతా రెడ్ క్రాస్ లో చేరి స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పేదలకు, ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఆపదలో ఉన్న వారికి సేవ చేసే అవకాశం రెడ్ క్రాస్ కల్పిస్తుందని పేర్కొన్నారు. రక్తదానాన్ని ప్రోత్సహించడంలో, ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించడంలో రెడ్ క్రాస్ సంస్థ ముందుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ కె ప్రభాకర్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎన్ చారి, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బిసు మచ్చగిరి. మాజీ సర్పంచ్ చేతరాషి అంజయ్య, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 41 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ వెల్లడించారు.

# అందుబాటులో జనుము జీలుగా విత్తనాలు

## మండల వ్యవసాయ అధికారి శ్రీహరి



వాస్తవం : అందోలు

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జనుము జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మంగళవారం ఉదయం 8 గంటల నుండి పంపిణీ కార్యక్రమం ఉంటుందని అందోల్ మండల వ్యవసాయ అధికారి శ్రీహరి తెలిపారు .విత్తనాలు జనుము ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం జోగిపేట జీలుగా విత్తనాలు పిఏసిఎస్ ఆందోల్, డిసిఎంఎస్ బ్రాహ్మణపల్లి చౌరస్తాయందు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావలసిన రైతులు తమ తమ గ్రామాల పరిధిలో గలనాలుగు రైతు వేదికలో ఏఈఓల దగ్గర 2.20 ఎకరాలకు ఒక బ్యాగు చొప్పున గరిష్టంగా నాలుగు బ్యాగులు పంపిణీ కొరకు పట్టా పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్సులు తీసుకువచ్చి పర్మిట్ తీసుకొని షాపు వద్దకు వెళ్లి విత్తనాలు తీసుకోవాలని సూచించారు. జనుము 40 కేజీల బ్యాగు ధర రూ 3110, జీలుగా 30 కిలోల బ్యాగు ధర రూ 2452.50 , జనుము జీలుగా కలిపి 2000 బ్యాగుల వరకు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా ఉండాలని అవసరమైతే ఇంకా విత్తనాలు తెప్పించడానికి సన్నాహాలు చేసి ఉన్నామని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిన ఇంటి కల



వాస్తవం : కొడిమ్యాల

కొడిమ్యాల మండల కేంద్రంలో ఏడెల్లి రాజయ్య కాంతవ్వ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ ఇళ్లలో భాగంగా నిర్మించుకున్నారు అట్టి ఇంటి గృహప్రవేశం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలో గుడిసెలు లేని గ్రామాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని రాబోవు రోజుల్లో మరిన్ని ఇండ్లు ఇళ్ళు లేని నిరుపేదలకు అందిస్తామని తెలిపారు లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించారు ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు,గోగురి మహిపాల్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి పలు గ్రామాల సర్పంచులు కదారి మల్లేశం,నేరెళ్ల మహేష్,గంగవ్వ, నాయకులు పర్లపల్లి ప్రసాద్,మ్యాకల మల్లేశం,వినోద్ రెడ్డి, లింగాల అజయ్,కొత్తూరి సతీష్,రంజిత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయం ముట్టడికి రైతులు భారీగా తరలిరావాలి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో గత రెండు నెలలుగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, రైస్ మిల్లర్ల దోపిడీకి నిరసనగా మంగళవారం 26-05-2026 ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డిపేట ఎమ్మార్వో కార్యాలయం ముట్టడికి మండలంలోని అన్ని గ్రామాల రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల రైతు సంఘం అధ్యక్షులు పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం నుండి కనీసం 100 మంది రైతులు పాల్గొని రైతుల సమస్యలపై ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ఇవ్వాలని కోరారు."రైతు నిశ్శబ్దంగా ఉంటే అన్యాయం పెరు గుతుంది... ప్రశ్నిస్తే మార్పు మొదలవుతుంది. రైతు అడిగేది దానం కాదు, తన కష్టానికి న్యాయం " అని నాయకులు పేర్కొన్నా రు.రండి. ..తరలిరం డి...రైతుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడండి.

# అక్రిడేషన్ కార్డ్స్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇవ్వాలి

### జర్నలిస్ట్ సంక్షేమ సంఘం

### జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్

### అనర్హుల్ని తొలగించాలని జెఎస్ఎస్ డిమాండ్

### అక్షర జ్ఞానం లేని వారు కూడా జర్నలిస్టులేనా

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని జెఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా పెద్దపల్లి జిల్లాలో అనర్హులు అక్రిడేషన్లు అందుకుంటున్నారని,జిల్లాలో ప్రభుత్వం రేషన్ షాప్ డీలర్లు,వ్యాపారస్తులు, అక్రిడియేషన్స్ 30 వేల నుండి



40 వేల వరకు కొనుగోలు చేస్తున్నారని,నిజమైన జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని,ఒక సంస్థలో పని చేస్తూ వేరొక సంస్థ ద్వారా అక్రిడేషన్స్ పొందుతున్నారని,ఒక నిరుద్యోగికి ప్రభుత్వ ఉద్యోగం వస్తే ఎస్బి ఎంక్వైరీ,ఇంటలిజెంట్ ఎంక్వయిరీ ఏ విధంగా వారిపై గతంలో ఏమైనా క్రిమినల్ కేసులు నమోదయాయని,విద్యార్హతలు ధృవీకరణ పత్రాలు నిజమైనవా..?కావా..? అని ఏ విధంగా ధ్రువీకరించుకుంటున్నారో అదే విధంగా జర్నలిస్టులపై ఎంక్వయిరీ చేసి ధ్రువేకరించుకున్నాకనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కొంతమందిపై పోలీసు రికార్డులో క్రిమినల్ కేసులు,బ్లాక్మెయిల్ కేసులు ఉన్నవారికి కూడా అక్రిడేషన్ కార్డులు ఉండటం,నిజమైన వర్కింగ్ జర్నలిస్టు చేసుకున్న పాపం అనడంలో సందేహం లేదు అని అన్నరు.ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తూ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నేర్పించుకోవాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ అక్రిడేషన్ పై దృష్టి సాధించి నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్,రాష్ట్ర కార్యదర్శులు వోడ్నాల లత, కన్నూరి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ రఘు,ఉపాధ్యక్షులు రావుల రాజకుమార్,ప్రచార కార్యదర్శి అనిల్,జిల్లా కోశాధికారి ఓమేష్,సబ్బితం లక్ష్మణ్,సుమన్ టీవీ లావణ్యరెడ్డి,జెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

అక్రిడేషన్ కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానానికి బదులుగా జిల్లా కలెక్టర్ సొంత పరిశీలనలో పెండింగ్ ఉంచడంతో నిజమైన జర్నలిస్టులకు అన్యాయం,ప్రభుత్వం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇస్తామని చెబుతుంది.అందుకు భిన్నంగా పెద్దపల్లి జిల్లాలో జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ వివరిస్తున్నారు.ఇదే విషయంపై త్వరలోనే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి,కమిషనర్లకు ఫిర్యాదు,మిగిలిన నిజమైన జర్నలిస్టులందరికీ ఈ నెలలోపే అక్రిడేషన్ జారీ పూర్తి చేయాలి జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్,జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన అనంతరం అడిషనల్ కలెక్టర్కు వినతిపత్రం అందజేత.ఏ పేపర్లో అయినా పనిచేసే నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సంక్షేమ సంఘం జె ఎస్ ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.అనంతరం లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రానికి సంబంధించి అడిషనల్ కలెక్టర్ డిపిఆర్ఓ కు ఫార్వర్డ్ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇస్తామని చెబుతున్నారని తెలిపారు.అందుకు



భిన్నంగా పెద్దపల్లి జిల్లాలో అక్రిడేషన్ కమిటీ చైర్మన్గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ అక్రిడేషన్ కమిటీ సభ్యులు అన్ని పత్రికలకు సంబంధించిన 187 మంది జర్నలిస్టులను గుర్తించి ఏకగ్రీవంగా తీర్మానం చేసి సంతకాల తో కూడిన జాబితాను కలెక్టర్కు అందజేశారు అని తెలిపారు.అందుకు జిల్లా కలెక్టర్ తన సొంత పరిశీలనలో కొంతమంది ఇతర ఉపాధి పనులు చేస్తున్నారని,కొన్ని పత్రికలకు సర్కులేషన్ లేదని,కొంతమంది విలేకరులు కాదనే కారణాలు చూపిస్తూ 34 మంది జర్నలిస్టులను పెండింగ్లో ఉంచారని తెలిపారు.వారిలో నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు తెలియకుండానే ఇన్చార్జి డిపిఆర్ఓ నేరుగా సమాచార శాఖ కమిషనర్ కు పంపించి కేవలం 138 మాత్రమే అక్రిడేషన్ కార్డులు జారీ చేశారని తెలిపారు.వీరిలో కొంత మంది నేర ప్రవృత్తి కలిగిన వారు,ఇతర ఉద్యోగాలు చేస్తున్న వారు,కొంతమంది పత్రికల యజమానులు రాజకీయ నేపథ్యం కలిగిన వారు అనరులకు అక్రిడేషన్లు ఇచ్చారని విమర్శించారు.ఇదే విషయంపై త్వరలోనే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లుగా తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా వెంటనే స్పందించి అనరులైన జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్లను తొలగించాలని,పెండింగ్ లో ఉన్న వారిలో నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్న అన్ని పత్రికలకు సంబంధించిన నిజమైన వర్కింగ్ జన్మిస్తులకు ఈ నెలలోపు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిజమైన జర్నలిస్టులకు అన్యాయం..జర్నలిస్టుల సక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్ పెద్దపెల్లి జిల్లాలో ప్రతిసారి అక్రిడేషన్ విషయంలో నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లాలో డీలర్లు వ్యాపారస్తులు ప్రభుత్వ ఉద్యోగులకు అక్రిడేషన్లు ఇచ్చారని వారిని గుర్తించి తొలగించాలని డిమాండ్ చేశారు.24 గంటలు రాత్రి పగలు వార్తలు కవర్ చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న చిన్న పత్రికలు పెద్ద పత్రికలు అనే తేడా లేకుండా నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.చిన్న పత్రికల్లో పని చేసే నిజమైన అన్యాయం జరగకుండా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శులు కన్నూరి రాజు,ఓడ్నాల లత,జాతీయ కమిటీ సభ్యులు సబ్బితం లక్ష్మణ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంథని రఘు,జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి అనిల్, జిల్లా కోశాధికారి ఓమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమన్ టీవీ కరస్పాండెంట్ జేఎస్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లావణ్య రెడ్డి జిల్లా కమిటీకి మద్దతుగా పాల్గొన్నారు.

## హైదరాబాద్ డిఎంఈ ధర్నాకు తరలి వెళ్లిన శానిటేషన్ సెక్యూరిటీ గార్డులు

**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సానిటేషన్ సెక్యూరిటీ గాడ్స్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిర్వహించే ఛలో హైదరాబాద్ డి ఎం ఈ కార్యాలయం ధర్నాకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ముశం రమేష్ మాట్లాడుతూ...ఆస్పత్రిలో పనిచేసే కార్మికులు కరోనా సందర్భంగా తమ ప్రాణాలను సైతం పనంగా పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు సేవ చేసినా కార్మిక పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ఎన్నో రోజుల నుండి పోరాడుతున్న పట్టించుకున్న పాపాన ప్రభుత్వం పోతలేదని,కాంట్రాక్టర్ కార్మికుల నుండి పిఎఫ్ డబ్బులు దోపిడి చేస్తున్న కూడా ప్రభుత్వానికి తెలిసి కూడా కాంటాక్టపై చర్యలు తీసుకోవడం లేదని, కార్మికుల జీతాల నుండి డబ్బులు వసూలు చేసి పిఎఫ్ ఖాతాలో జమ చేయడం జరుగుతోందని, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికులకు కాంట్రాక్టుల దోపిడీ ఒకపక్క ప్రభుత్వం కనీస వేతనం



అమలు చేయకపోవడం వల్ల అనేక ఇబ్బందులు కార్మికులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే కాలంలో నిరువదికసమ్మెకు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాం సదానందం, గో డిశాల తిరుపతి, ఎర్ర రమేష్, తడగొండ విజయ్ కుమార్, పండుగ వెంకటేష్, మచ్చ కాళిదాస్, తదితరులు, వర్కర్ లు పాల్గొన్నారు.

## తక్షణమే డాక్టర్ని నియమించండి

### మన్నె గోవర్ధన్ రెడ్డి

**వాస్తవం జూబ్లీహిల్స్**



సమస్యలపై సమరంలో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గ జూబ్లీ హిల్స్ డివిజన్ ఇందిరానగర్ లో గత రెండు నెలలుగా బస్తీ దవాఖానలో డాక్టర్ లేకపోవడంతో స్థానిక ప్రజలు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఖైరతాబాద్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి ఈ సమస్యపై పై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే డాక్టర్ ను నియమించాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ మాజీ అధ్యక్షులు పెరిక కిరణ్ బాబు, బాబు గౌడ్, కొండలరావు, దీపక్, విక్కీ, పుంటి సాయి, నయీమ్, ప్రేమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

వాస్తవం



# పెద్దమ్మ బోనాల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



వాస్తవం : కొడిమ్యాల

కొడిమ్యాల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్నా శ్రీ పెద్దమ్మ తల్లీ బోనాల కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు , కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు,గోగురి మహిపాల్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్లు కడారి మల్లేశం,నేరెళ్ల మహేష్,గంగవ్వ,నాయకులు పర్లపల్లి ప్రసాద్,మ్యాకల మల్లేశం,అజయ్ గౌడ్, గోల్కొండ రాజు,చొక్కాల నాగార్జున,వినోద్ రెడ్డి,లింగాల అజయ్,పిడుగు అనిల్ రెడ్డి,కొత్తూరి సతీష్,రంజిత్,నిఖిల్, సాయి,సన్నీ,తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుంటలో మహిళా భవన్‌కు భూమిపూజ



వాస్తవం : జైపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా భవన్‌ల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆదివారం వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపన చేశారు.ఇందులో భాగంగా మండలంలోని ముదిగుంట గ్రామంలో సర్పంచ్ ఆకుల రవికుమార్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యురాళ్లతో కలిసి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా భవన్‌లను నిర్మిస్తోందన్నారు. సంఘాల సమావేశాలు, శిక్షణా తరగతులు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నాణ్యతతో భవన నిర్మాణం పూర్తిచేసి త్వరలోనే మహిళలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఐకేపీ సీసీ, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# జంక్ ఫుడ్‌తో దుష్ప్రభావాలు ..న్యూట్రిషన్ ఫుడ్‌తో లాభాలు

## సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలి
## కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

జంక్ ఫుడ్ తో దుష్ప్రభావాలు పొంచి ఉంటాయని మెరుగైన ఆరోగ్యం కోసం న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో మహిళా వారోత్సవాలు జరిగాయి. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలలో భాగంగా జరిగిన న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పోషకాహార మేళా లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. అంగన్వాడీ ద్వారా గర్భిణులకు ఈ విధమైన పౌష్టికారాన్ని అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 6వ తేదీ నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఇప్పటి వరకు ప్రతి వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలు కింది స్థాయి నుండి పై అధికారి వరకు అందరూ సమర్ధవంతంగా పని చేసి విజయవంతం చేశారని తెలిపారు. ఈనెల 25 నుండి ప్రారంభమైన మహిళా వారోత్సవాలను కూడా అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. సేంద్రీయ పద్దతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్ వాడి టీచర్లు గ్రామీణస్థాయి మహిళలకు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీ మహిళలకు, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుందని చెప్పారు. పోషకాహార మేళా ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం జరిగిందని అన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ... తీసుకునే ఆహారాన్ని బట్టే మన శరీరం మనకు ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. తద్వారా మనకు ఏవిధమైన వ్యాధులు దరి చేరకుండా ఉంటాయని అన్నారు. మహిళా వారోత్సవాలలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్, అంగన్వాడీ లబ్ధిదారులు, తల్లితండ్రుల చేత వంటల పోటీల కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు న్యూట్రిషన్ ఫుడ్ పైన అవగాహన కలిగిస్తూ స్టాల్స్ నందు తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు పండ్లకు సంబందించిన ఆహార పదార్ధాలను స్టాల్ లో ప్రదర్శనకు ఉంచారు. హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గర్భిణి బాలింతలు, కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలు నిర్వహించారు. గర్భిణి బాలింతలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు, వంటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, పిడి డిఆర్డిఓ, డిడబ్ల్యూఓ శ్రీలత, సిపిఓ సౌమ్య, శ్రీలక్ష్మి, అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ అనిత, పిడి మెప్మా, సిడిపిఓ శాంతి కుమారి, 7 ప్రాజెక్టు ల సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, డి డబ్ల్యు ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో రైతులకు తప్పని తిప్పలు

## అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దైన వడ్లు
## తడిసిన వడ్లను షరతులు లేకుండా తీసుకోవాలి గోవింద్ శ్రీధర్

వాస్తవం : మాడుగుల

రంగారెడ్డి జిల్లా, మాడ్గుల మండలం,లో సోమవారం కురిసిన అకాల వర్షం కారణంగా నాగిళ్ల వద్ద కొనుగోలు కేంద్రం వేలాది కింటల్లో ఒడ్లు తడిసి ముద్దయి నేలపాలు అయ్యాయి గత 15రోజులుగా ఈ రోజన్నా తమ వడ్లు ప్రభుత్వం కొంటదేమోనని,తెచ్చిన బాకీలు కట్టుకుందామని ఎదురుచూస్తున్న రైతులకు అకాల వర్షం వారి ఆశలపై నీళ్లు పోసింది.గత వారం క్రితమే అకాలవర్షం రావొచ్చని హెచ్చరించిన ప్రభుత్వం వాతావరణ శాఖ వెల్లడించిన విషయం అందరికీ తెలిసిందే అధికారులు నిర్లక్ష్యం చేసి చివరికి వారి నోటికాడి బుక్కను నీటి పాలు చేసింది.ఇంకా 46 మంది రైతులు తమ వడ్లు ప్రభుత్వం కొంటుందేమోనని వేచి చూసిన వర్షం తో రైతులు కన్నీటి పర్యంతమౌతున్నారు.ఇంకా చినుకులు పడుతూనే వున్నాయి,వడ్లు ఆరె అవకాశం లేదు, ఇంకా 3 రోజులలో వడ్లు ఆరక పోతే మొలకలొచ్చి వడ్లు దేనికి పనికిరాని పరిస్థితి ఏర్పడుతుంది. ఫ్యూచర్ సిటీ ల మీద , గ్రీన్ ఫీల్డ్ ల మీద వున్న శ్రద్ధ రైతుల మీద ఉండకపోవటం బాధాకరం.వెంటనే నాగిళ్ల కొనుగోలు కేంద్రం లో వున్న వడ్లన్నిటిని ఎటువంటి షరతులు పెట్టకుండా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని పూర్తిగా కరాబైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ ఎస్ నాయకులు గోవిందు శ్రీధర్, డిమాండ్ చేశారు.



# బీఎస్పీ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీఎస్పీ పార్టీ మాజీ రాజేంద్రనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు యాప చెట్టు యాదగిరి, పలువురు నాయకులు. సోమవారం శంషాబాద్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసింహ రాచమల్ల, 118 డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కెసిఆర్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన యువత బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి యువత ముందుండి పనిచేయాలని కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్. బాల ప్రసాద్, విజయేందర్, ఎస్. నవీన్, సుధాకర్, దయాకర్, మల్లేష్, భాను, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

